## తిర్లాపురం గ్రామంలో ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన గ్రామ సర్పంచ్




**చింతకాని ఏప్రిల్ 12ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం పట్ల గ్రామ సర్పంచ్ అభినందనలు తెలియజేశారు, ఈ సంవత్సరంలో అందరూ ఉత్తీర్ణులు సాధించటం పట్ల వారి తల్లిదండ్రులకు,మన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చినందుకు హృదయపూర్వక అభినందనలు విద్యార్థులు కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయాలు గ్రామానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నిలబెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు

**తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు**
**ధైర్యం చెప్పిన గ్రామ సర్పంచ్ అనుమోలు చంద్రకళ**
**బోనకల్ ఏప్రిల్ 12 ప్రజావేదిక ప్రతినిధి ( తెల్లబోయిన సుమన్)**




బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావడం పట్ల గ్రామ సర్పంచ్ అనుమోలు చంద్రకళ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయాలు గ్రామానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నిలబెట్టాలని సూచించారు.గ్రామంలోని ఇతర విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఇంటర్మీడియట్ పరీక్షల్లో కొంతమంది విద్యార్థులకు ఆశించినంత మార్కులు రాకపోవడంతో నిరుత్సాహానికి గురికాకూడదని అన్నారు. ఒకసారి ఫలితం ఆశించిన విధంగా రాకపోయినా, అది జీవితంలో ముగింపు కాదని, ఇది మరింత కృషి చేయడానికి అవకాశం అని పేర్కొన్నారు.

విద్యార్థులు అధైర్యపడకుండా, తమ లోపాలను గుర్తించి మరింత పట్టుదలతో మళ్లీ పరీక్షలకు సిద్ధమవాలని పిలుపునిచ్చారు. సరైన ప్రణాళికతో చదివితే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని తెలిపారు.

తల్లిదండ్రులు కూడా పిల్లలకు మానసిక ధైర్యం ఇచ్చి, ఒత్తిడి లేకుండా ప్రోత్సహించాలని సూచించారు. ఓటమిని విజయానికి తొలి అడుగుగా తీసుకుని ముందుకు సాగాలని గ్రామ నాయకులు ఆకాంక్షించారు.

## నాగులవంచ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్



**చింతకాని ఏప్రిల్ 12ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి పండుగ శుభ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకొని శ్రీ సీతారామచంద్రుల స్వామివార్ల 16 రోజుల పండగ శుభ సందర్భంగా స్వామివార్ల పవళింపు సేవ లో పాల్గొన్న నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీ కోదండ రామస్వామి దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వరరావు దేవాలయ కమిటీ డైరెక్టర్స్ వెచ్చ మంగపతి, ఏటుకూరి శిరీష, పడిశాల మైసయ్య, సిరిశాని బాబు,వేముల కృష్ణ,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# శోక్ల తండలో చిన్న పిల్లలపై పిచ్చికుక్కల దాడి.





### -నలుగురు గాయాలు.


**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 12.**

బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో కుక్కలు, కోతులు స్వైర విహారం చేస్తున్నాయి.శోక్ల తండలో శనివారం రాత్రి పిచ్చికుక్కల దాడికి నలుగురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. పిచ్చికుక్కల దాడిలో మాలోత్ భూపతి( 27) జ్ఞానేశ్వర్( 3 )తేజ బావ్ సింగ్(65 ),సౌజన్య( 7),వారిలో ఊయలలో పడుకున్న జ్ఞానేశ్వర్ ను పిచ్చికుక్క కాటుతో తీవ్ర గాయాలు కావడంతో వారి తల్లిదండ్రులు భూపతి,శిరీష అత్యవసర వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.పిచ్చికుక్కలు, కోతుల దాడులతో వెంకట్రాంపురం గ్రామ పంచాయతీలో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.అరికట్టాల్సిన అధికారులు మౌన నిద్రలో ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులు కుక్కల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

## మాజీ శాసన మండల సభ్యులు సామినేని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల పీ ఆర్ టి యు నాయకులు.

**చింతకాని ఏప్రిల్ 12ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

ఖమ్మం పి ఆర్ టి యు ఆఫీస్ నందు మాజీ శాసన సభ్యుల మండలి నాయకులు సామినేని హిమంతరావు విగ్ర ఆవిష్కరణ కార్యక్రమంలో..పి ఆర్ టి యు నాయకులు,పాలుగోన్నారు.ఈ కార్యక్రమం లో డి సీ సీ బి కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ పెన్షర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య,వ్యాయామ ఉపాధ్యాయులు మంద ప్రసాద్, పినపాక హై స్కూల్ మ్యాథ్స్ టీచర్ గురవయ్య, నాయకులు విజయ భాస్కర్, సిరిపోరపు రమణ, షేక్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చాటిన హారిక కి సన్మానం కార్యక్రమం.

**చింతకాని ఏప్రిల్ 12 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని హరిక సన్మాన కార్యక్రమం మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన బట్ట వెంకయ్య (లేటు )-మమత దంపతుల మొదటి కుమార్తె హారిక ఈరోజు ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో బైపీసీ విభాగంలో.. 100/992 మార్కులు ఉత్తీరణ కొనసాగించి , స్టేట్ ర్యాంక్ సాధించిన బట్ట హారికను జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు అభినందించి, సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో.. ఆనాడు పేద విద్యార్థుల కోసం కస్తూరిబా హాస్టల్ ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్స్ కి దీటుగా చదివి పిల్లలు అత్యధిక ఉత్తీర్ణత సాధించటం హర్షనీయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,మొదటి వార్డు సభ్యులు తోటకూరి హరీష్, కాంగ్రెస్ నాయకులు, తాళ్లూరి రమేష్, తోటకూరి సైదేశ్వర రావు,నరసింహారావు, తన్నీరు పుల్లారావు, మండేపూడి కిషన్



రావు,సింగ్ కిషోర్, అలవాల వెంకటేశ్వర్లు, కాశీమల శీను,యరామల ప్రసాద్, కొత్తపెల్లి రామకోటి, కొత్తపెల్లి నరసయ్య,గ్రామ ప్రజలు తదితరులు అభినందించారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వున్నం బ్రహ్మయ్య.



**నేలకొండపల్లి ఏప్రిల్ 12 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామనికి చెందిన రావెళ్ళ అజయ్ కుమార్-ఇందిర, ల కుమారుడు వినయ్ కృష్ణ వెడ్స్ ప్రత్యూష ల వివాహ వేడుకకు హాజరైన నేలకొండపల్లి బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, తామరబండ పాలెం లోని సీత-రామ కళ్యాణ మండపం నందు వివాహానికి హాజరై నూతన దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. దంపతులు ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ ,మండల నాయకులు తెలగొర్ల లింగస్వామి, నాగరాజు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హైదరాబాదులో భారతరత్నం పురస్కారం..

**నేలకొండపల్లి ఏప్రిల్ 12 ప్రజావేదిక న్యూస్**




ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆదివారం నాడు హైదరాబాదులోని చిక్కడపల్లిలో గల త్యాగరాయ గాన సభలో కళా వెంకట దీక్షితులు వేదిక మీద భారతరత్నం పురస్కారం ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ అందజేసింది. ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకున్నారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క అసాధారణ ప్రతిభను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం సంస్థ సభ్యులు మరియు ప్రముఖులు గుగ్గిళ్ళ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని సన్మానం జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు తనకు 74 అవార్డులు వచ్చాయని, 136 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలనచిత్ర దర్శకులు ఆకుల రమేష్ రాజా, అభినందన,తెలంగాణ రాష్ట్ర సాక్ష్యం ఉపాధ్యక్షులు డి సుభాష్ గుప్తా, బహుముఖ కళాకారులు నాదమునుల రామారావు, మురళీకృష్ణ, ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ ప్రణయ్ కుమార్, ఆర్ స్నేహారెడ్డి, పుట్ట దీపికరుమ, గోపు శోభ, రిటైర్మెంట్ ఎంఈఓ దుర్గం రాజేశం గౌడ్, దుర్గాభవాని, కామరాజు రామారావు,తదితరులు పాల్గొన్నారు.

